ఉంచు, దాని చలనాన్ని అరెస్టు చెయ్యి. బయట ఏదో ఉంది అని నీకు అనిపిస్తోంది గాని బయట ఏమీ లేదు ఉన్నదంతా నీ హృదయంలోనే ఉంది.

శాస్త్రాన్ని ప్రమాణంగా పెట్టుకొని జీవించు. ఈశ్వరుడి మీద పరిపూర్ణమైన విశ్వాసం ఉంటే మాయదారి ఇస్తుంది. మీరు కఠినమైన సాధనలు ఏమీ చేయనక్కరలేదు. దైనందిన జీవితంలో మాట విషయంలో తిండి విషయంలో మీకు వచ్చే తలంపుల విషయంలో జాగ్రత్తగా ఉండండి. నీ దేహప్రారబ్దంలో ఉన్న పనిని నీవు చేసి తీరవలసిందే. అందువలన ఆ చేసేపని ప్రేమగా, ఇష్టంతో చెయ్యి, పాత వాసనలు పోతాయి, కొత్తవాసనలు రావు. అలా కాకుండా ఆ పనిని విసుగ్గా, చిరాకుగా, అయిష్టంతో చేస్తే నీకు చాకిరి తప్పదు, పాత వాసనలు అలాగే ఉంటాయి., కొత్త వాసనలు వచ్చి కలుస్తాయి. అందువలన పని చెయ్యండి ఎలాగ చెయ్యాలో తెలుసుకొని చెయ్యండి. భగవద్గీత మనకు తల్లి వంటిది. మన మనస్సుకు ఎన్ని రకాల సందేహాలు వస్తాయో అన్నింటికి గీతలో సమాధానాలు ఉన్నాయి. భగవద్గీతను అప్పుడప్పుడు చదువుతున్నాను అని ఒక భక్తుడు భగవాన్‌తో అంటే అప్పడప్పడు చదవటం కాదు, ఎప్పుడూ చదువు అన్నారు భగవాన్. భగవద్గీత సమన్వయ గ్రంధం. మన జీవితాన్ని ఎలా సమన్వయం చేసుకోవాలి, ఈశ్వరునితో అనుబంధం ఎలా ఉండాలి, మన ప్రవర్తనను ఎలా నియమించుకోవాలి, సమాజంతో మన అనుబంధం ఎలా ఉండాలి ఇలాంటి అనేక విషయాలను గీతలో భగవంతుడు చెప్పాడు. గీత పూర్తిగా అర్ధం కాకపోయినా ఎంతవరకు అర్ధమయితే అంతవరకు అర్ధమవుతుంది. అవకాశం ఉన్నవారు అందరూ గీతను అధ్యయనం చేయండి. మనకు దేహం వచ్చినందుకు ఈ దేహాన్ని మేగ్జిమమ్ ఉపయోగించుకొని మరల దేహం రాకుండా చూసుకోవాలి.






ఓం నమోభగవతే శ్రీరమణాయ



# రమణ భాస్కర



సంపుటి : 8 సంచిక : 2 పుష్పం : 3-5 05-10-2002

**RAMANA BHASKARA**
**TELUGU SPIRITUAL FORTNIGHT MAGAZINE**
PAGES : 20

**VOL : 8** **ISSUE : 02**

EDITOR
**P.S. RAMA RAJU**

EDITING
**P.H.V. SATYAVATHI**
(HYMA)

**SUBSCRIPTION**
Yearly : **Rs. 150/-**
Each Copy : **Rs. 8/-**

**ADDRESS**
**RAMANA BHASKARA**
SRI RAMANAKSHETRAM
**JINNURU - 534 265**
W.G.Dt., A.P.

**PUBLISHER**
P.S. RAMARAJU
LAKSHMI MODERN RICE MILL
**ULLAMPARRU - PALAKOL**
☎ 08814 - 24589, 24689

**PRINTER**
SHRIRAM GRAPHICS
BANK STREET - **PALAKOL**
☎ 08814 - 22438, 24278

## మతి ఎంతో గతీ అంతే....

మనిషి భ్రష్టుడు కావటం ఎంత సులభమో, బాగుపడటం కూడా అంతే సులభం. వృధా చింతనలో మునిగినవాడు పతన మౌతాడు, శ్రామికుడు పనికాగానే పనిముట్టును తన నుండి తీసి ఆవలపెట్టినట్లే, ఆలోచన అవసరమే దానినే నిరంతరం బ్రతుకు తెరువుకోసం ఖర్చుపెట్టకుండా దాన్ని విడిచి ఆత్మ యందు విశ్రాంతి పొందాలి. దీనికి పవిత్రత చాలా ముఖ్యం. "భావమే విధికి నామాంతరం అంటారు పెద్దలు. ముళ్ళపొదలనునాటి ద్రాక్ష ఫలాలను ఆశించటం వెర్రి. మనం అపవిత్రభావాలను, దుష్టసంకల్పాలను తలిస్తే, అవే మనకు ఎదురౌతాయి. ప్రతీ ఆలోచనకు, చేతకు ప్రతిస్పందన తప్పనిసరిగా ఉంటుంది. సర్వసాక్షి అయిన ఈశ్వరుడు "కర్మఫలదాత" అనే విషయం నిరంతరం

**ఈ సంచికలో......** **సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు**

12-09-2002 భీమవరం ........ 3
15-09-2002 భీమవరం ........ 8
23-09-2002 జిన్నూరు ........ 13

**Visit us @ www.srinannagaru.com**

స్ఫురణకు రావాలి. ఇంద్రియాలు చెలరేగి మనలను ఒక వంకకు లాగివేస్తున్నా, జాగరూకులమై, మన అద్వితీయమైన ఇచ్ఛాశక్తిని ప్రయోగించి, బ్రహ్మాత్మ భావాన్ని నిలుపుకోవాలి. 'మన పరిసరాలు యిలా ఉండాలి, అలా ఉండాలి'' అని మనం అనుకొంటూ ఉంటాము, మన భావాలు ఎక్కడ జీవిస్తున్నవో మనం అక్కడే జీవిస్తూ ఉంటాము. ఎంతవరకూ మనం అజ్ఞానంలో ఉంటామో అంతవరకూ మనం "సత్యాన్ని" తెలుసుకోలేము. అంతవరకూ బాధతో, మనం కాపురం ఉండక తప్పదు. పవిత్ర ప్రేమ భగవంతునికి ప్రత్యామ్నాయ పదం. మోసంతో నడిచినంత వరకూ హాని తప్పదు - ఆనందానికి సుఖానికి మనం దూరంమౌతాము. గురువు ఆజ్ఞను మనస్సుకు ఎదురుగా పెట్టుకొని పరిశీలించి మనస్సు ఎటువెడుతున్నదో తెలుసుకోవటం గొప్ప విషయం - ఈ విషయంలో విజయంలో ఉన్నామా? అపజయంలో ఉన్నామా? అని గ్రహించాలి. ఇవి అన్నీ చెప్పటం సులభం. ఎవరైతే ప్రతీ రోజూ మనస్సు యొక్క పోకడలను గ్రహించి, మందలించుకొంటూ మనస్సును కాపలాకాసుకొంటారో వారే మహాత్ములౌతారు. దృశ్యమును గూర్చి జ్ఞానమే బంధం. ఆ బంధం లేకపోతే మోక్షం. మన మనస్సు సెంటరులో ఉంది. రైతుకు ఏ పంట వెయ్యాలో ముందు స్వేచ్ఛ ఉంటుంది. వేసిన తరువాత వేసిందే ఫలిస్తుంది. ఏ గతిని పోవాలో మనకు ముందు స్వేచ్ఛ ఉంది. ఎక్కడ కోర్కెలు ఎక్కువగా ఉంటే మనస్సు అక్కడకు వెళ్ళి కూర్చుంటుంది. పిల్లిని మనం ఎంత జాగ్రత్తగా లాలించినా, బెదిరించినా మన దృష్టి మరలితే ఆహారపదార్థాలను తస్కరిస్తుంది. మనస్సు కూడా అంతే. ఏ విషయాలపై మనస్సు వేగంగా పరుగెడుతోందో తెలుసుకొని వాటిపైనుండి మనస్సును ఉపసంహరించేవరకూ ఏ దేవుడూ మనకు సాయం చెయ్యలేడు. కాని మన సాధనలో నిజాయితీ ఉంటే సద్గురువు కృపతో అసాధ్యమనుకొన్నది, సుసాధ్యమౌతుంది. మనం కృతార్థులమౌతాము.

- సాగిరాజు రామకృష్ణంరాజు, అర్థవరం



1A

కోరికలు ఉండకూడదు, కోరిక వలన దు:ఖం వస్తుంది అని చెప్పారు. అయితే నేను అరుణాచలం కోరికతో వచ్చానా, కోరిక లేకుండా వచ్చానా అని అడిగారు, అరుణాచలం వెళ్ళాలి అనే కోరికతోనే వచ్చావు అన్నారు. మరి కోరిక ఉండకూడదు అని మీరు అంటున్నారు కదా అని ఆ భక్తుడు అడిగారు. అప్పుడు భగవాన్ నీకు అరుణాచలం వెళ్ళాలి అనే కోరిక ఒక్కటే ఉందా, ఇంకా కోరికలు ఉన్నాయా అని అడిగారు. నాకు చాలా కోరికలు ఉన్నాయి అందులో అరుణాచలం వెళ్ళాలి అనేది ఒకటి అని చెప్పాడు. అరుణాచలం వెళ్ళాలి అనేది కూడా కోరికేగాని అది మంచికోరిక. అయితే మంచి కోరికలు వదిలేసి చెడ్డకోరికలు దాచుకొంటారా అన్నారు భగవాన్. మీరు చెడ్డకోరికలు వదిలేసి మంచి కోరికలు పోషించుకొంటే, అవి మిమ్మల్ని లిబరేషన్ దగ్గరకు తీసుకొని వెళతాయి. శివుడు ఈ కొండకు ఎందుకు పరిమితం అయి ఉన్నాడు అని ఒకరు భగవాన్‌ను అడిగారు. ఈ దేహమే నేను, ఈ దేహమేనేను అని ఎక్కడికి వెళ్ళినా ఈ శవాన్ని మోసుకుని తిరుగుతున్నావు. నీవు కాని ఈ శవంతో తాదాప్యం పొందితే నీకు తప్పగా లేదు కాని శివుడు ఆ కొండతో తాదాప్యం పొందితే నీకు పొరపాటు అనిపిస్తోందా అన్నారు. ఈ శవాన్ని నేను అని నీవు అనుకోవటం ఎంత నిజమో, ఆ కొండ శివుడు అనుకోవటం కూడా అంతే నిజం. ఇవన్నీ వ్యవహారిక సత్యములే గాని పారమార్థిక సత్యాలు కాదు. మన హృదయంలో ఉన్న సత్యంఒక్కటే నిజం. అక్కడకు చేరుకొనేవరకు మనకు సుఖంలేదు, శాంతి లేదు, ఆనందం లేదు. మనకు సత్యం అర్థమయ్యేవరకు అసత్యంలో నుండి వేరుపడలేము సరికదా అసత్యాన్నే సత్యం అనుకొంటాము. నీ హృదయంలో ఉన్న సత్యం నీకు అనుభవంలోనికి వచ్చినప్పుడు నీలో ఎంత దు:ఖం ఉన్నా అది అంతా ఆనందంగా, సుఖంగా మారిపోతుంది.

మీకు భగవంతుడు ఇచ్చిన అవకాశములను మేగ్జిమమ్ ఉపయోగించుకొని, దేహాన్ని మనస్సును జాగ్రత్తగా ఉపయోగించుకొని, సత్పురుషులతో సహవాసం చేసి, కాలాన్ని వృథా చేసుకోకుండా నీవు వచ్చిన పని చూసుకో. ఏ పని మీద మనం ఈ ప్రపంచంలోనికి వచ్చామో ఆ పని పూర్తి చేసుకోవాలి. ఆత్మజ్ఞాన సముపార్జన కోసం మనం ఈ భూమి మీదకు వచ్చాము, వచ్చిన పని మర్చిపోకూడదు. మనస్సును నియమించుకోవాలి, నిగ్రహించుకోవాలి. నియమింపబడిన మనస్సుకి మాత్రమే లోచూపు కలుగుతుంది. అంతర్దృష్టి కలిగిన వాడు మాత్రమే ఆత్మాన్వేషణ చేయగలడు. మనస్సును సమానంగా

దేహ ప్రారబ్దానికి, జ్ఞానానికి ఎటువంటి సంబంధంలేదు. నా దేహప్రారబ్దం అరుణాచలం తీసుకొని వచ్చింది. అరుణాచలం వచ్చి నేను కొత్తగా పొందింది ఏమీ లేదు. నేను పొందవలసింది ఏదో మధురైలోనే పొందాను అన్నారు భగవాన్. ఆయన 17వ సంవత్సరంలోనే మరణానుభవం ద్వారా మరణంలేని స్థితిని పొందారు. ఈ దేహానికి, తన హృదయంలో ఉన్న సద్వస్తువుకు ఏమాత్రం సంబంధంలేదు అని ఆయనకు అనుభవంలోనికి వచ్చింది. ఆయనలో ఈగోసెన్స్ ఏమాత్రం కనబడదు. మేము సాధన పేరు మీద చాలా ఇబ్బందులు పడుతున్నాము, మీరు ఏమీ సాధన లేకుండా ఆత్మసింహాసనం మీద కూర్చొన్నారు అని భగవాన్‌తో అంటే సాధన పేరు మీద మీరు ఏదైతే బాధ అనుకొంటున్నారో ఆ బాధ అంతా నాకు పూర్వజన్మలలో అయిపోయి ఉండవచ్చు అని చెప్పారు. మీ గురించి మేము అరుణాచలం వచ్చాము అని భగవాన్‌తో అంటే మరి నేను ఎవరి గురించి వచ్చాను అన్నారు. నన్ను ఏ ఈశ్వరుడయితే ఇక్కడకు తీసుకొని వచ్చాడో ఆయనే మిమ్మల్ని కూడా ఇక్కడకు తీసుకొని వచ్చాడు. నన్ను తీసుకొని వచ్చినవాడు వేరు, మిమ్మల్ని తీసుకొని వచ్చినవాడు వేరు కాదు అన్నారు. అది నిరహంకారస్థితి. దేహమేఆత్మ, దేహమేసర్వస్వం అని నీవు అనుకొంటున్నావు. ఆత్మ అంటే నీకు తెలియటం లేదు, తెలియకపోయినా ప్రమాదం లేదు కాని ఆత్మకానిదానిని ఆత్మ అనుకొంటున్నావు ఇక్కడే ప్రమాదంలో పడుతున్నావు. నిజంకానిది నిజంఅని మన బుద్ధి అనుకొంటోంది కాలప్రవాహంలో కొంతకాలానికి ఇది నిజం కాదు అని బుద్ధి గ్రహించి దానిని వదిలేస్తుంది. ఇదికాదు, ఇదికాదు అని ఇలా అన్వేషణ చేయగాచేయగా సత్యానుభవం కలిగినప్పుడు అక్కడ స్థిరపడుతుంది. తెలివైన వారు వారి తెలివే ఆత్మ అనుకొంటారు, మంచితనం ఉన్నవారు వారి మంచితనమే ఆత్మ అనుకొంటారు. ఇలా ఆత్మకానిదానిని ఆత్మ అనుకొంటూ ఉంటారు. అక్కడ నుండి నిన్ను సెపరేట్ చేసి సత్యాన్వేషణలో నిన్ను నిలబెడతాడు. ఇది అంతా గురువు చేస్తాడు, గురువు యొక్క గైడెన్స్ నీకు లోపలనుండి వస్తూ ఉంటుంది. గురువు ఎంతటి వాడో అంతటి వాడుగా నిన్ను చేసే వరకు గురువు నిన్ను విడిచిపెట్టడు. మన శరీరం మరణించినప్పుడు బంధువులతోటి, స్నేహితులతోటి, పరిసరాలతోటి ఉన్న సంబంధం తెగిపోతుంది గాని గురువుతో ఉన్న సంబంధం తెగదు.

కోరికలు ఉండవచ్చా? కోరికలు ఉండకూడదా? అని ఒకరు భగవాన్‌ను అడిగారు.

**5-10-2002**



## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహ భాషణములు, 12-9-02, భీమవరం

ప్రియమైన ఆత్మబంధువుల్లారా!

మన హృదయంలో భగవంతుడు అంతార్యామిగా ఉన్నాడు. ఆ దేహం ఈ భూమి మీదకు ఎందుకు వచ్చిందో ఆ ప్రారబ్దాన్ని బట్టి దానిని అడిస్తున్నాడు. ఆయనే కర్త, ఆయన అంతటా ఉన్నాడు, మన హృదయంలోను ఉన్నాడు. నీ హృదయంలో ఉన్నది ముందు నీకుఅనుభవంలోనికి వస్తే ఇక్కడ ఉన్నదే అంతటా ఉంది, అంతటా ఉన్నదే ఇక్కడ ఉంది అని నీకు తెలుస్తుంది. అదే ఆత్మ, అదే చైతన్యం. మనం కాశీ వెళ్ళాలంటే ముందు ప్లాన్ చేసుకొంటాము. ఎలా వెళ్ళాలి, అక్కడ ఎన్ని రోజులు ఉండాలి. ఎంత డబ్బు ఖర్చు అవుతుంది అని ప్లాన్ చేసుకొంటాము. అలాగే ఇప్పుడు మన హృదయంలోనికి వెళ్ళటానికి మనం ప్లాన్ చేసుకోవాలి. నీటిలో పడిన వస్తువును తెచ్చుకోవటానికి వాక్కును బంధించాలి, ప్రాణాన్ని బంధించాలి, ఆ వస్తువు ఎంత లోతులలో ఉందో అంతలోతులలోనికి ఊపిరి బిగపెట్టి వెళ్లాలి, ఆ వస్తువును పైకి తెచ్చేవరకు అలా ఉండాలి, అంత శక్తి మనకు ఉండాలి. అలా ప్లాన్ చేసుకొనే నీటిలోనికి దిగుతాడు, లేకపోతే ఎటూ కాకుండా చనిపోతాడు. మన హృదయంలో ఉన్న వస్తువు ఎంతలోతులలో ఉందో అక్కడకు చేరటానికి మనం ప్లాన్ చేసుకోవాలి. సహనం, ఓర్పు లేని మనుషులు అంతలోతులలోనికి దిగలేరు. అంతలోతులలోనికి దిగటానికి మనస్సుకు ప్రిపరేషన్ ఉండాలి, శక్తి ఉండాలి. మనం రాగద్వేషములు తగ్గించుకోవాలి. రాగద్వేషములు ఎక్కువగా ఉన్నవాడు లోపలకు దిగలేడు. మనల్ని ఎవరైనా చిన్నమాట అంటే పడము. ఒక మనిసికి ఏదైనా పరీక్ష పెడితే వాడు నిజమైన సాధకుడు అయితే రియాక్టు అవ్వడు. భూమికి ఎంత సహనం ఉందో అంత సహనం ఉంటేనే ఆత్మముత్యం మన హృదయంలో ఎంతలోతులలో ఉందో అంత లోతులలోనికి మనం వెళ్ళగలము. అసూయ ఉన్నవారు, అసహనం ఉన్నవారు, అవినయం ఉన్నవారు లోపలకు వెళ్ళలేరు. లోపలకు వెళ్ళటానికి కళ్యాణగుణాలు ఉండాలి. హృదయం యొక్క లోతులలోనికి ప్రయాణం చేసేటప్పుడు ఏదో కొద్ది దూరం వెళ్ళి వెనక్కి వచ్చేయటం కాకుండా సత్యవస్తువును చేరటానికి తగిన కళ్యాణగుణాలు ఉన్నాయో లేదో చూసుకొని వాటిని సంపాదించుకోవటానికి ముందుగా ప్లాన్ చేసుకోవాలి. కళ్యాణగుణాలు లేకుండా మనం లోపలకు వెళ్ళటానికి ప్రయత్నం చేసినా ఫెయిల్ అవుతాము. మనకు ఎంతవరకు అర్హత ఉందో, యోగ్యత ఉందో అంతవరకు వెళ్ళగలము గాని అంతకు మించి ఒక్క అంగుళం కూడా వెళ్ళలేము.

**రమణ భాస్కర**

మీ హృదయంలో భగవంతుడు ఉన్నాడు అని మీకు తెలియటం లేదు అని ఆయన లేడు అంటే ఉన్నవాడు ఎక్కడికి పోతాడు. ఆయన ఉన్నాడు అని తెలుసుకోవటానికి మీకు సత్పురుషుల సహవాసం లేదు, సద్గ్రంథ పఠనం లేదు, ఈశ్వరుని పాదాలయందు భక్తి లేదు, సత్కర్మ చేయాలనే కాంక్షలేదు. హృదయంలో ఉన్న భగవంతుడు మనకు తెలియకపోవటానికి ఎవరో ఇతరులు కారణం కాదు, మన కోరికలే కారణం. ఇంటికి చెదపురుగులు ఎటువంటివో మనస్సులో వచ్చే చెడుతలంపులు అటువంటివి అని చెపుతారు, అవి మనస్సును పాడుచేసి నరకానికి దారి చూపిస్తాయి. మనస్సు విషయాలను చింతిస్తూ ఉంటే బంధం. ఇప్పుడు బంధించ బడటమేకాదు మరల ఏ శరీరం వచ్చినా బంధమే. ఆ శరీరం నీవు కాకపోయినా అది నేనేఅంటావు, దేహమే నేను అనే భావన నిన్ను విడిచిపెట్టదు. ఎవరో సాధన ఫలించిన వారు, గురువు అనుగ్రహం ఉన్నవారు దేహబంధంలో నుండి, విషయ చింతనలో నుండి విడుదల పొందుతారు గాని అది సామాన్యమానవుడికి సాధ్యం కాదు. నీవు ఆత్మచింతనలోనికి వస్తే స్వతంత్రుడవు అవుతావు, మృత్యువును జయిస్తావు, దేహం చనిపోతున్నప్పటికి నేను ఉంటాను అనే అనుభవం నీకు కలుగుతుంది, అదే అమృతానుభవం. నీవు ఏది చింతిస్తే అదే అవుతావు. నిరంతరం విషయాలను చింతిస్తూ ఉంటే ఆరోజుకారోజు లోకానికి దగ్గర అవుతావు, చావుపుట్టుకలనే తరంగాలలో తేలి ఆడుతూ ఉంటావు. ఆత్మచింతన వలన, ఆత్మభావన వలన నీవు ఆత్మే అవుతావు. ఈ దేహం ఉండగానే నీకు ఆత్మానుభవం కలిగితే ఆనందప్రవాహంలో, శాంతిప్రవాహంలో ఊగిసలాడతావు., వాడికిఎటుచూసినా ఆనందమే, ఎటుచూసినా శాంతే. నీవు మనస్సుతో చూస్తే మోహింపబడతావు. నువ్వు ఆత్మఅయి ఆత్మతోటి చూస్తే ఈ సృష్టిలో ఏ వస్తువు కూడా, ఏ మనిషి కూడా నిన్ను మోహపెట్టదు. అది చివరిస్థితి.

నీవు దేహానికి, ఇంద్రియాలకు, మనస్సుకు పరిమితం అయిపోయావు అనుకో, నీవు ఎవరో నీకు తెలియబడలేదు అనుకో కనీసం భవిష్యత్ జన్మలలో నీకు దు:ఖాన్ని తీసుకొని వచ్చే పనులు, అశాంతిని తీసుకొని వచ్చే పనులు చేయవద్దు అని పరమాత్మ చెపుతాడు. భక్తిభావన వలన కూడా అహంభావన నశిస్తుంది. భక్తిమార్గంలో మనకుఆదర్శపురుషుడు ప్రహ్లాదుడు. ప్రహ్లాదుడు ఇతరులను ద్వేషించలేదు, అందరి క్షేమం కోరాడు గాని ఎవరికి అపకారం తలపెట్టలేదు. తనను అపార్థం చేసుకొన్న వారిని కూడా అర్థం చేసుకొన్నాడు గాని వారిని విమర్శించలేదు అందుచేతనే ప్రహ్లాదుడు భక్తులలో అగ్రగణ్యుడు అయ్యాడు, జీవన్ముక్తుడు అయ్యాడు. దేహాభిమానం మనిషిని పీడించేస్తుంది. మీకు ఏరకమైన దుంఖం

అనుకొంటున్నావో వారు ఏమీ ఆశించకుండా సేవ చేస్తున్నారా? వాడు ఏది ఆశించినా అది స్వార్థమే. వాడు ప్రపంచంలో ఉన్న దు:ఖాన్ని ఎలా పరిష్కరించగలడు. ఒకవేళ వాడు ఏదైనా చేసినా అది తాత్కాలికమే. జీవితంలో ఎక్కువ ఉద్రేకపడటం వలన మనకు తెలియకుండా మన స్వరూపానికి దూరమవుతాము. జీవితంలో ఎటువంటి పరిస్థితులుఎదురైనా వాటిని భరించగలగాలి. గాంధిగారు జీవితంలో ఎన్నో అవమానాలను భరించాడు అందుచేత ఆయన మహాత్ముడయ్యాడు. అవమానాలను భరించే శక్తి ఆయనకు లేకపోతే ఆయన మహాత్ముడు అవ్వలేడు.

కొంతమంది ఊరక ఉంటారు, ఏమీ చేసినట్లు కనబడరు, వారి వలన ఈ సృష్టికి ఏమి ఉపయోగం జరుగుతుంది అని అడుగుతున్నారు. వారు ఈ లోకానికి సహాయసహకారములు అందించటం లేదు అని మీకు ఎలా తెలుసు అంటున్నారు భగవాన్. మనం చేతితో చేసే పనికంటే మన తలంపుకి ఎక్కువ శక్తి ఉంది. మన ప్రేమ, ఆప్యాయత పరిమితమైనవి, జ్ఞాని యొక్క ప్రేమకు హద్దులు లేవు. నీ హృదయంలో ఉన్న నిజం అనుభవంలోనికి వచ్చేవరకు ఏదోరకమైన బాధ నిన్ను వెంటాడుతూనే ఉంటుంది. ఈ జన్మలోనే కాదు, రాబోయే జన్మలో కూడా ఏదోరకమైన కష్టం జీవుడిని వెంటాడుతూనే ఉంటుంది. ఏదో ఒక వ్యక్తిని బట్టి, వస్తువును బట్టి నేర్చుకొనేది కాదు ఈ విద్య, నీ మనస్సును లోపలకు ఉపసంహరించవలసిందే. అది ఎక్కడయితే ఉదయించి వస్తోందో అక్కడవరకు మనస్సును ఉపసంహరించవలసిందే. ఆ ప్రయత్నంలో ఏదో బలహీనత మరల బయటకు తీసుకొని వస్తుంది. ఏ బలహీనత వలన నీ మనస్సు బాహ్యముఖానికి వస్తోందో అది నువ్వు గుర్తించి ఆ బలహీనతను తొలగించుకోవటానికి నీవుప్రయత్నం చేయాలి. ఆత్మజ్ఞానం కలిగిన తరువాత మొత్తం ప్రపంచం అంతా నీ హృదయంలో కరిగిపోతుంది. ఇప్పుడు దేహములోపల నేను ఉన్నాను, ప్రపంచం బయట ఉంది, దేవుడు ఎక్కడో ఉన్నాడు అని అనుకొంటున్నాము. ఇది మన అజ్ఞానానికి గుర్తు. జ్ఞానికి ఈ లోకం, దేవుడు మొత్తం సృష్టి అంతా కూడా తన హృదయంలోనే కరిగిపోతాయి. అంటే ఇంక వేరుభావన లేదు, తనకంటే లోకం వేరు అనుకొన్నప్పుడు భయం కలుగుతుంది, అంతా తానే అనుకొన్నప్పుడు భయరహితుడవుతాడు.

నీకు తలంపు వచ్చాక తెలుస్తుంది. కాని నీకు తలంపు రాకముందే నీలో ఏ వికారములు ఉన్నాయో అంతర్యామిగా ఉన్న ఈశ్వరుడు చూస్తూ ఉంటాడు. నీలోపలఉన్న వాసనలను కెలికి తలంపు క్రింద నీ బ్రెయిన్ లోనికి తీసుకొని వచ్చినప్పుడు అది ఉన్నట్లు నీకు తెలుస్తుంది. ఆ వాసన తలంపు క్రింద మారితే గాని అది మనకు తెలియదు. ప్రాణప్రయాణ సమయంలో నన్ను స్మరిస్తే నన్ను పొందుతావు అని భగవంతుడు చెపుతాడు కాని మనం ఆయనను స్మరించలేము. ఎందుచేతనంటే మనకు దేహబాధ ఉంటుంది, మనస్సులో ఎన్నో బలహీనతలు ఉంటాయి. చనిపోయే టప్పుడుహృదయంలో ఉన్న వాసనలు అన్నీ తలంపు రూపంలో వస్తాయి. తలంపులు హృదయం నుండి బ్రెయిన్‌కు తిరుగుతూ ఉంటాయి. నీకు ఏ తలంపు అయితే బాగా ఇష్టమో మనస్సు వెళ్ళి ఆ తలంపును పట్టుకొంటుంది, దానినిబట్టి నీకు పునర్జన్మ వస్తుంది. స్నేహితులను ఎంచుకోవటంలో, పుస్తకాలు చదవటంలో నీకు ఛాయిస్ ఉంది కాని పునర్జన్మ ఎక్కడ జన్మించాలి, ఎటువంటి జన్మరావాలి అనే దానిలో నీకు ఛాయిస్ లేదు. నీ పూర్వజన్మ సంస్కారములను బట్టి దానిని ఈశ్వరుడు నిర్ణయిస్తాడు. మనకు ఆత్మజ్ఞానం కలుగకపోవటానికి కారణం ఏమిటి అంటే ఫలానా రూపం నాది అనుకొంటాము, ఆ దేహానికి ఒక పేరు ఉంటుంది, ఆ దేహం ఏదో పని చేస్తూ ఉంటుంది. ఆ దేహంతో, ఆదేహానికి ఉన్న పేరుతో, ఆ దేహం చేస్తున్న పనితో తాదాప్యం వలన ఈ మూడింటి వలన మనకు ఆత్మజ్ఞానం కలగటం లేదు. మీరు ఏదైనా ఒక మంచి పని చేసారు అనుకోండి. మీ శరీరం ద్వారా ఆ పని చేయించిన వాడు భగవంతుడే, మీరు కాదు అది మర్చిపోయి నేను చేసాను అని మీరు అనుకోవటం వలన అజ్ఞానంలో కూరుకొని పోతున్నారు, మరణానంతరం చీకటి లోకాలకు వెళ్ళిపోతున్నారు. దేహంతోటి దానికి ఉన్న పేరు తోటి, అది చేసేపని తోటి తాదాప్యం ఉన్నంతకాలం భగవంతుడిని అర్చన చేయవలసిందే, భగవంతుడిని నమ్మవలసిందే, భగవంతుడిని స్మరిస్తే కాని వీటిలోనుండి విడుదలపొందలేము. మనం ఏదైనా సాధన చేస్తున్నాము అనుకోండి. ఈజన్మలో ఒకవేళ ఫెయిల్ అయినా రాబోయేజన్మకు అది కలిసివస్తుంది, సాధనాబలం మనకూడా వస్తుంది. అందుచేత చేసిన సాధన, చేసిన మంచి వృధా అయిపోతుంది అని ఎవరు భయపడవలసిన పనిలేదు. లోకంలో ఎంతోమంది ప్రజాసేవ చేస్తున్నారు వారు ప్రపంచంలో ఉన్న దు:ఖాన్ని ఎందుకు పరిష్కరించలేక పోతున్నారు అని అడిగితే ఎవరైతే ప్రజాసేవ చేస్తున్నారు అని నీవు వచ్చినా దేహాభిమానమే కారణం. మనం అనుకొన్నా అనుకోకపోయినా జరిగేదంతా ఈశ్వర సంకల్పమే. ఈశ్వరసంకల్పాన్ని గౌరవించటమే సాధకుడి లక్ష్యం. భగవంతుడి సంకల్పాన్ని ఎవరైతే గౌరవిస్తున్నాడో వాడే భక్తుడు. భగవదనుభవం పొందటానికి ముందు మన మనస్సు ప్రిపేర్ అవ్వాలి. మనం చేసే సాధన అంతాకూడా ఆ ప్రిపరేషన్ కోసమే. ప్రిపరేషన్ పూర్తి అవ్వకపోతే మనకు భగవదనుభవం కలుగదు. బహుజన్మల కృషి వలన గాని నీ మనస్సు పక్వానికి రాదు అని భగవంతుడు చెప్పాడు. ఎక్కువ ఉద్రేకపడే వారితో సహవాసం చేయకూడదు. ఎక్కువ ఉద్రేకపడే వారితో సహవాసం చేస్తే నీ మనస్సు డిస్టర్బ్ అయ్యి, ఉన్న తెలివి పోతుంది, నీ బుద్ధి పాడైపోతుంది. బుద్ధి పాడైపోయినప్పుడు మన దగ్గర ధనం ఉన్నా, మనకు చదువు ఉన్నా ఏమీ ప్రయోజనం లేదు. మనోమూలంలోనే భగవంతుడు ఉన్నాడు. మనస్సును దాని మూలంలోనికి పంపటానికి వైరాగ్యం కావాలి, అభ్యాసం కావాలి, వివేకం కావాలి, పుణ్యబలం ఉండాలి, వీటి అన్నింటికంటే ఈశ్వరుని కరుణ ఉండాలి. ఈశ్వరుని కరుణ అసాధ్యాన్ని కూడా సాధ్యం చేయగలదు. ఈశ్వరుని దయ అత్యంత ముఖ్యమైనది.

మీకు అదృష్టం వచ్చినా దురదృష్టం వచ్చినా అవి నిజం కాదు, ఇవి అన్నీ కాలప్రవాహంలో కొట్టుకొని పోతాయి. మన శరీరమే కాల ప్రవాహంలో కొట్టుకొని పోతుంది. అటువంటప్పుడు ఈ అదృష్టం, దురదృష్టం ఎంతసేపు ఉంటుంది. ఈ అదృష్టం, దురదృష్టం లోపలఉన్న చైతన్యానికి కాదు, దేహమునేనుఅనే తలంపుకు ఇవి అన్నీ వస్తాయి, అందువలన ఏది వచ్చినా మీరు ఉద్రేక పడవద్దు. మనస్సు అంటే తలంపుల సమూహము. మీరు ఎలా ఉండాలనుకొంటున్నారో అలాఉండటం నిజం కాదు, మీరు ఏదిగా ఉన్నారో అలాఉండటం నిజం. ఇలా ఉండాలి, అలా ఉండాలి అని అనుకొనేవి అన్నీ మనస్సుయొక్క గొడవలు. రోగం తగ్గించుకొంటే మరల ఎప్పుడైనా రావచ్చు అసలు రోగం ఎందుకు వచ్చిందో ఆ కారణం తీసేయమంటారు భగవాన్. అలాగే తలంపులను అణిచిపెట్టుకొని కూర్చొంటే మరల విజృంభించవచ్చు, అసలు తలంపులు ఎందుకు వస్తున్నాయో చూసుకోండి. తలంపు వచ్చాక నిగ్రహించుకోవటం వేరు, అసలు తలంపు పుట్టకుండా చూసుకోవటం వేరు. దేహము నేను అనేతలంపే మనస్సు. ఈ తలంపు ఉంటే మంచితలంపులు, చెడుతలంపులు ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. గాఢ నిద్రలో నీకు దేహము నేను అనే తలంపు లేదు. గాఢనిద్రలో అది లేకపోయినా నీవు సుఖంగా ఆనందంగా ఉన్నావు. ఉదయం మొదలు రాత్రి నిద్రపోయేవరకు దేహము నేను అనేతలంపు ఉంది, అది నిన్ను పీడిస్తోంది. జాగ్రదవస్థలో

నీవు సాధన చేసి దేహము నేను అనే తలంపును నశింప చేసుకొంటే గాఢనిద్రలో ఉన్న సుఖం, శాంతి ఆనందం ఎఱుకతో సహా నీవు జాగ్రదవస్థలో అనుభవించవచ్చు. మీకు ఎన్నితలంపులు వచ్చినా దాని అట్టడుగున దేహము నేను అనే తలంపు ఉంటుంది. అంత అట్టడుగునకు వెళితే గాని దానిని పట్టుకోలేవు. మనం కొంతవరకు లోపలకు వెళ్ళి వచ్చేస్తున్నాము. దానిని పట్టుకోవాలంటే మూలతలంపు ఎంత లోతులలో ఉందో అంతలోతులలోనికి నీవు ప్రయాణం చేయవలసిందే. దానికి బరువు ఉండాలి, పుణ్య బలం ఉండాలి, అర్హత ఉండాలి, ఈశ్వరుని దయ, గురుకటాక్షం ఉండాలి. ఇవి అన్నీ ఉంటేగాని మూలతలంపు మూలంలోనికి నీవు వెళ్ళలేవు. అక్కడకు వెళితే గాని అది నశించదు, అది నశిస్తే గాని సత్యమైన నేను నీకు తెలియదు. కాని ఈ మూలతలంపుని నేను అని మనం అనుకొంటున్నాము, ఇదే మాయ. ఇలా అనుకొంటూ జననమరణ ప్రవాహంలో కొట్టుకొని పోతున్నాము. ఈశ్వరానుగ్రహం లేకపోతే ఇందులోనుండి ఒడ్డుకు వచ్చే సమస్యే లేదు.

మనలను నడిపేది మనబుద్ధి, మన బుద్ధికి వికాశం, వివేకం కలుగజేయమని, ఆ బుద్ధికి భగవదనుభవం కలిగే శక్తిని ఇవ్వమని, ఆ బుద్ధికి జ్ఞానం కలుగజేయమని గాయత్రి మంత్రం అర్థం. గాయత్రి మంత్రం జపిస్తున్నాను అని ఒకరు భగవాన్‌తో చెపితే ఆ జపించేవాడి పిలక పట్టుకో అన్నారు భగవాన్. ఆ జపించేవాడే సైతాను, ఆ సైతాను పోవటానికి ఈ మంత్రం నీకు ఉపయోగపడాలి అన్నారు. గాయత్రి మంత్రం జపించేవాడు ఎవడు, వాడి గురించి అన్వేషణ చెయ్యి. వాడు ఎక్కడనుండి ఉదయిస్తున్నాడు, ఎక్కడ విజృంభిస్తున్నాడు అది చూడు. వాడు ఏ మూలంలో నుండి వస్తున్నాడో విచారణ చెయ్యి. అలా విచారణ చేస్తేనే నీ మనస్సు నశిస్తుంది. విచారణ చేయకుండా గాయత్రి మంత్రంతో ఆగిపోయావు అనుకో నీ మనస్సు అణుగుతుంది. గాని అది నశించదు. అణిగినమనస్సు ఎప్పటికయినా విజృంభించే ప్రమాదం ఉంది. నువ్వు ఒకే చోట గెడ్డపార వెయ్యి. నీవు 20 సార్లు వేసినా ఒకే చోట వేస్తే నీరు దొరుకుతుంది. అలాగే నీకు నచ్చిన మార్గం ఎన్నుకో, ఇందులో బలవంతం వద్దు, ఒకే మార్గాన్ని ఎన్నుకొని అందులో ప్రయాణం చేసి నీవు లోపలకు వెళితే జ్ఞానగంగ నీకు దొరుకుతుంది. అంతేగాని నీవు 20 సార్లు 20 చోట్ల గెడ్డపార వేస్తే నీకు నీరు దొరకదు. అలాగే నీకు రోజుకో మతం, రోజుకో పిచ్చి, రోజుకో దేవుడు ఇలా పెట్టుకొంటే నీవు లోపలకు దిగలేవు. ఎవడికో పిచ్చి పడితే మనకూ ఆ పిచ్చి పడితే బావుండును అనుకోవటం. మీకు తలకాయ ఉంది కదా దానిని ఉపయోగించుకోండి. తలకాయ ఊపటానికి కాదు, ఆలోచించటానికి. మీరు జాగ్రత్తగా ఆలోచించుకోండి. మీకు ఇష్టమైన





రాకపోవటానికి స్వార్థం, గర్వం కారణం. మనం ఎన్ని సాధనలు చేసినా ఎంతో కొంత స్వార్థం తగ్గించుకోకపోతే, గర్వం తగ్గించుకోకపోతే మనకు మిగిలేది సున్న. బాహ్యంగా నీకు బంధువు కాకపోయినా నీ క్షేమం కోరేవాడు, నీకు మంచిని ఉపదేశించేవాడు నీకు నిజమైన బంధువు అని విదురుడు ధృతరాష్ట్రునితో చెప్పాడు. నాకు రాత్రి సరిగా నిద్ర పట్టటం లేదు అని ధృతరాష్ట్రుడు విదురుడిని అడిగాడు. సంపద అంతా చెడ్డవారికి ఇచ్చావు, మంచివారిని అడవికి పంపావు అయినా వారు నీ పట్ల సహృదయంతో ఉన్నారు. సంపద ఎలా ఉపయోగించాలో తెలియని వారికి సంపదను ఇచ్చావు. ఇంక నీకు రాత్రి ఎలా నిద్రపడుతుంది అన్నాడు విదురుడు. నిన్ను నీవు చూసుకొన్నప్పుడు నీలో ఉన్న దోషాలను చూసుకో, ఇతరులను చూసినప్పుడు వారిలో ఉన్న మంచిగుణాలను చూడు. ఇతరులలో ఉన్న మంచిగుణాలను చూసి, వాటిని ప్రాక్టీసుచేయటం వలన మన చైతన్య స్థాయి పెరుగుతుంది. ఈశ్వరసాక్షాత్కారం పొందటం ఎలా అని ఒక భక్తుడు అడిగితే పరిపూర్ణ శరణాగతి వలన ఈశ్వరసాక్షాత్కారం కలుగుతుంది. మనం భగవంతుడిని అది కావాలి, ఇది కావాలి అని అడుగుతాము. మనకు ఏది మంచిదో మనకంటే భగవంతుడికి ఎక్కువ తెలుసు. అందుచేతనే నేను లేను, నీవే ఉన్నావు, నీ ఇష్టమే నా ఇష్టం అని భగవంతుడి ఇష్టానికి అనుగుణంగా మనం జీవించాలి. దేహప్రారబ్ధాన్ని బట్టి ఏది వచ్చినా అది నీ యొక్క దయ అని అనుకొంటూ ఉంటే ద్వైతబుద్ధి నశిస్తుంది.

మనం దేహగతమైన నేనుకు పరిమితమై ఉన్నాము. జీవుడిని నేను అనే తలంపు లేని స్థితికి తీసుకొని వెళ్ళటమే నాలుగు వేదముల యొక్క సారం. బాహ్యవిషయముల నుండి నీకు ఏదైనా సుఖం వస్తుందనుకో, ఆ సుఖం యొక్క గర్భంలో దు:ఖం ఉందని నీకు తెలియటం లేదు, పరిణామంలో నీ సుఖం, సంతోషం అంతా దు:ఖంగా మారిపోతుంది. మనకు బుద్ధి సూక్ష్మత లేకపోవటం వలన, అభ్యాసబలం వైరాగ్యబలం లేకపోవటం వలన పుణ్యకర్మలు చేయకపోవటం వలన, మనస్సులో ఉన్న ఇరుకుతనం వలన భగవంతుడు చెప్పిన మాటలు మనకు అసత్యముగా కనిపిస్తాయి.

ఎవరి అనుగ్రహం పొందటం కోసం నీవు ప్రయత్నం చేస్తున్నావో ఆయన నీలోపలే ఉన్నాడు. నీ యజమాని నీ లోపల అంతర్యామిగా ఉన్నాడు. నీలో ఏ వికారము ఉందో

అలా తీసుకొంటే సాధనకు అనుకూలంగా ఉంటుంది. తిండిదగ్గర జాగ్రత్తగా లేకపోతే సత్వగుణం రాదు. సత్వగుణం లేకపోతే మన బుద్ధి నిర్మలం అవ్వదు, దానికి ఏకాగ్రత రాదు. అందుచేత ఆహారం విషయంలో బహుజాగ్రత్తగా ఉండాలి. విహారం అంటే మన ప్రవర్తన విషయంలో జాగ్రత్త అవసరం. మనం ఏపని చేసినా ఇతరుల గుర్తింపు కోసం చేయకూడదు, చేసే పనినిర్మలంగా చేయాలి, అది ఇతరులకు ఉపయోగపడాలి, మన ఆధ్యాత్మిక అభివృద్ధికి సహకరించాలి. ఇతరుల గుర్తింపు కోసం చేస్తే చిత్తశుద్ధి రాదు, మోక్ష ద్వారం తెరువబడదు. మన స్వభావంలో ఎంతవరకు మార్పువచ్చింది, మనకు మారుమనస్సు ఎంతవరకు వచ్చిందని ఏరోజు కారోజుచూసుకోవాలి. మన మనస్సు ఎలాఉంది, మనకు ఎటువంటి తలంపులు వస్తున్నాయి, మనం ఎందుకు మాట్లాడుతున్నాము, మనం చేసే పనిఎందుకు చేస్తున్నాము అని జాగ్రత్తగా చూసుకోవాలి. మాట, చేత, తలంపు విషయంలో అహంభావన లేకుండా జాగ్రత్తగా చూసుకొంటే దానికి వెళ్ళే ఆహారం ఆగిపోయి అహంభావన దాని అంతట అదే రాలిపోతుంది.

మంచి తలంపులు, చెడు తలంపులు మనస్సులోనే ఉన్నాయి. కాని మంచి తలంపులు సద్వస్తువుని తెలుసుకోవటానికి సహకరిస్తాయి. కళ్యాణగుణాలు ఉంటేసద్వస్తువును తెలుసుకోవటానికి సహకరిస్తాయి, లేకపోతే సద్వస్తువుకు దూరమవుతాము. మన మనస్సు అణగాలి, మనస్సుకు లోచూపు లేకుండా అది అణగదు, ఇది గ్రహించాలి. నీకు ఎప్పుడైనా సంతోషం వస్తే అతిగా సంతోషించినా, దు:ఖం వస్తే అతిగా దు:ఖ పడినా నీవు ఆధ్యాత్మికంగా పతన మవుతావు,నీ స్వరూపానికి నువ్వు దూరమవుతావు. సంతోషం, దు:ఖం కూడా ఒక వికారమే. కలలో వచ్చే దు:ఖం ఎటువంటిదో, జాగ్రదవస్థలో వచ్చే దు:ఖం కూడా అటువంటిదే. కాని జాగ్రదవస్థలో వచ్చే దు:ఖం కొంచం ఎక్కువ సేపు ఉంటుంది. స్వప్నంలో వచ్చే దు:ఖం తక్కువ సేపు ఉంటుంది. కాని రెండూ సమానమే. భక్తుడు కాని వాడికి, వివేకం లేనివాడికి, తెలుసుకోవాలనే కాంక్ష లేనివాడికి వినయం లేనివారికి నీకూ నాకూ జరిగిన సంభాషణ చెప్పటం మంచిది కాదు అని గీతలో కృష్ణుడు అర్జునుడికి చెప్పాడు. సబ్జక్టు వినటానికి కూడా అర్హత, యోగ్యత ఉండాలి లేకపోతే విపరీతఅర్థాలు వస్తాయి. మనం దైనందిన జీవితంలో చాలా క్వైట్‌గా ఉండాలి. ఈ ప్రపంచంలోనికి వచ్చి వెళ్ళిపోయిన జాడకూడా తెలియకుండా మనపని నిశ్శబ్దంగా చేసుకొంటూ వెళ్ళిపోవాలి. చాలామందికి ఆత్మజ్ఞానం





మార్గంలో ప్రయాణం చేయండి. మీకు ఇష్టమైన భగవంతుని రూపం మీద నిరంతరం మనస్సును నిలబెట్టండి. అలాగ కూడా మీ మనస్సు అణుగుతుంది. అణిగిన మనస్సుకు లోచూపు కలుగుతుంది. మీ మనస్సుకు ఏకాగ్రత వచ్చే కొలదీ, మనస్సు నిర్మలం అయ్యే కొలది నిశ్చలం అయ్యేకొలది లోపలకు దారి కనబడుతుంది. మనకు ఆత్మదృష్టి వస్తే అంతా ఆత్మే కనబడుతుంది. మనకు వికారాలు రాకుండా ఉండాలంటే ఆత్మతో చూడాలి, కాని మనం మనస్సుతో చూస్తున్నాము అందువలన మనం పాడైపోతున్నాము. ఆత్మలో బేధం లేదు, మనస్సులో బేధాలు ఉన్నాయి. మనస్సుతో చూడటం వలన విబేధాలు ఎక్కువైపోతాయి. అందుచేత ఆత్మతో చూడటం నేర్చుకోవాలి.

మేము ప్రాపంచిక వ్యవహారాలలో మునిగి ఉన్నాము. లోకానికి దగ్గరగా ఉన్నాము, భగవంతుడికి దూరంగా ఉన్నాము. ఒక బాధపోయి కొద్దిగా సుఖంగా ఉన్నాము అంటే ఇంకో బాధ వచ్చేస్తోంది. ఈ వ్యధ పోయిందంటే ఇంకో వ్యధ వచ్చేస్తోంది. దానిని తప్పించుకోలేక పోతున్నాము అని ఒకరు భగవాన్‌తో చెపుతున్నారు. దానికి భగవాన్ ఏమి చెపుతున్నారు అంటే భగవంతుడు అనేవాడు ఒకడు ఉన్నాడు. అని ఆయనను విశ్వసించండి, ఆయనను ప్రార్థించండి మీ బాధలు అన్నీ తగ్గుతాయి అన్నారు. భగవంతుడిని నమ్మండి, ఆయనతో అనుబంధం కుదరాలంటే ఆయనను ప్రార్థించండి. భగవంతుడే మనకు పెద్దచుట్టం. ఆ పెద్దచుట్టాన్ని మనం మర్చిపోతున్నాము. ఆయనే మనలో అంతర్యామిగా ఉన్నాడు. మన శరీరం కంటే , మనస్సుకంటే అత్యంత సమీపంగా మనలో ఉన్నాడు. భగవంతుడిని విశ్వసించి, ఆయనను ప్రార్థన చేస్తే ఆయనతో అనుబంధం కలుగుతుంది. అప్పుడు ఆయన దయ మీ మీద ఆపరేట్ అవ్వటం ప్రారంభమవుతుంది., మనస్సు ఉన్నంత సేపు బాధలు, వ్యధలు తప్పవు. మనస్సే ఒకపెంట, పెంటమీద కూర్చొని వాసన వస్తోంది అంటే రాకుండా ఎలా ఉంటుంది. మనస్సు అనే పెంటను వదిలి పెట్టండి. మీరు నమ్మకపోయినా భగవంతుడు ఉన్నాడు. అందుచేత భగవంతుడు ఉన్నాడు అని నమ్మి, ఆయనతో అనుబంధం పెట్టుకోండి. అయనతో అనుబంధం వలన మీ మనస్సు చల్లబడుతుంది, మీకు వ్యధలు వచ్చినా వ్యధ క్రింద ఉండదు, కష్టాలు వచ్చినా కష్టం క్రింద ఉండదు. ఆయనతో అనుబంధం వలన మీకు కష్టం అంతా సుఖంగా మారిపోతుంది. అందువలన భగవంతుడు ఉన్నాడని పూర్తి విశ్వాసంతో ఆయనను ప్రార్థించి ఆయనతో అనుబంధం పెట్టుకోండి అన్నీ చక్కబడతాయి.

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 15-9-02, భీమవరం

ప్రియమైన ఆత్మబంధువుల్లారా!

దేహానికి అనారోగ్యం రావచ్చు, మనస్సుకు అశాంతి రావచ్చు వాటి గొడవ నీకేల, అవి రెండూ నీవు కాదుకదా, నవ్వు ఆత్మవై ఉన్నావు, ఈ ఘర్షణలు అన్నీ కూడ దేహానికి సంబంధించిన విషయాలు, మనస్సుకు సంబంధించిన విషయాలు. నీవు నిర్మలంగా నిశ్చలంగా ఉండి ఆలోచిస్తే నీకే తెలుస్తుంది. తొందరపడవద్దు. నిర్మలమైన బుద్దికి, నిశ్చలమైన బుద్దికి, ప్రశాంతమైన బుద్ధికి అన్నీ తెలుస్తాయి. బుద్ధిలో స్పష్టత ఉన్నప్పుడు మాటలో, రాతలో జీవితవిధానంలో స్పష్టత ఉంటుంది. అందువలన బుద్ధిలో క్లారిటీ రావాలి. పుట్టినది మొదలు చనిపోయేవరకు ఎవరి జీవితం ఒకే రకంగా ఉండదు. ఆదేహప్రారబ్దమును బట్టి ఆ దేహంలో ఏది అనుభవించాలో అది అనుభవిస్తాడు. దానితో నీవు తాదాప్యం పొందవద్దు. నువ్వు తాదాప్యం పొందావా పరిస్థితులు అనుకూలంగా ఉంటే పొంగు, పరిస్థితులు ప్రతికూలంగా ఉంటే కుంగు వచ్చేస్తుంది, నీ బుద్దిలో హెచ్చు తగ్గులు వచ్చేస్తాయి, దీనివలన నీ భక్తి చెడిపోతుంది. మీకు పరిస్థితులు బాగాఉన్నా అదీ స్వప్నమే, బాగాలేకపోయినా అదీ స్వప్నమే అనుకోండి. భగవంతుడిలో ఐక్యమవ్వటమే మన జీవితగమ్యం అదితప్పించి మిగతావన్నీ స్వప్న సమానము. భక్తి చెడిపోతే భగవంతుడితో అనుబంధం తెగిపోతుంది, ఎప్పుడైతే అనుబంధం తెగిపోయిందో భగవంతుడిలో ఐక్యమవ్వలేము, మన జీవితగమ్యాన్ని మిస్ అవుతాము. స్వల్పవిషయాలను, చిల్లరవిషయాలను దృష్టిలో పెట్టుకొని ఇక్కడ ఆగిపోతే మనం పొందవలసింది మిస్ అయిపోతాము. అందుచేత బహుజాగ్రత్తగా ఉండాలి. మన చిత్తాన్ని బాగుచేసుకొంటే శాంతి కలుగుతుంది, జ్ఞానం కలుగుతుంది. మన మనస్సు అక్కరలేని విషయాలలోనికి వెడుతూ ఉంటే దాని చాపల్యం ఆపటానికి మనం లోపల శాంతిని పెంచుకోవాలి. పచ్చగడ్డి తిన్న దూడ ఒట్టిగడ్డి వైపుకు దాని మొఖం తిరగదు అలాగే మనకు హృదయంలో ఉన్న శాంతి దొరికితే మనస్సు బాహ్యావిషయాలు వైపుకు చూడదు, దాని చాపల్యం ఆగిపోతుంది. మీకు కోపం, చిరాకు వస్తున్నాయి అనుకోండి నిరంతరం ఈశ్వరుని చింతించటం వలన కోపం చిరాకు తగ్గుతాయి. జ్ఞానానికి ముఖ్యమైనది అణకువ. ఎగిరి ఎగిరి పడే వాడికి ఏదీ రాదు. అణిగి అణిగి ఉండే వాడికి అన్నీ వస్తాయి. ఆత్మానుభవం కలుగుతుంది. అణకువ, ఓర్పు, సహనం వలన ఆలోచన యొక్క లోతులు పెరుగుతాయి. ఏ మనిషికైనా వైభవం బయటనుండిరాదు, లోపలనుండే వస్తుంది. ఒక మనిషిలో ఏదైనా ప్రత్యేకత కనిపిస్తోంది అంటే అది బయట నుండి వచ్చింది కాదు లోపలనుండి వచ్చింది. అరుణాచలేశ్వరుడు, ఆత్మవైభవం ఎలా ఉంటుందో మనకు

**5-10-2002**



## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహ భాషణములు, 23-9-02, జిన్నూరు

ప్రియమైన ఆత్మబంధువుల్లారా

ఈ శరీరం యొక్క పుట్టుక పుట్టుక కాదు, శరీరం యొక్క మరణం మరణం కాదు. ఇవి రెండూ వ్యవహారికసత్యములే గాని పారమార్థికసత్యాలు కాదు. మనందరకు నేను అనే తలంపు ఉంది, నేను అనే తలంపు లేనివాడు ఎవడూ లేడు. చైతన్యానికి నేను అనే తలంపు లేదు, దేహానికి కూడా నేను అనే తలంపు లేదు. దేహానికి, చైతన్యానికి మధ్యలో ఈ నేను అనే తలంపు ఉదయిస్తోంది. ఈ నేను అనే తలంపు ఎప్పుడైతే ఉదయించిందో అప్పుడు నీవు పుట్టావు, ఈ నేను అనే తలంపు ఎప్పుడైతే పూర్తిగా నశిస్తుందో అప్పుడు నీకు నిజమైన మరణం వస్తుంది. నాకు తెలుసును, నాకు తెలియదు అనేది అంతా మనస్సుకుసంబంధించిన విషయాలు. ఇది అంతా సాపేక్షికజ్ఞానం పరిధిలోనికి వస్తుంది గాని ఇది ఆత్మజ్ఞానం కాదు. నేను అనే తలంపు ఉన్నంతకాలం ద్వైతం ఉంటుంది. మనకు నేను అనేటప్పటికి దేహం స్ఫురిస్తుంది అంటే అది దేహంతో తాదాప్యం పొంది ఉంటుంది. ఆ తలంపు ఉన్నంతకాలం జననమరణ చక్రంలో తిరుగుతూ ఉంటాము. నీవు భక్తిమార్గంలో ప్రయాణం చేసినా, జ్ఞానమార్గంలో ప్రయాణం చేసినా, కర్మ మార్గంలో ప్రయాణం చేసినా ఏ మార్గంలో ప్రయాణం చేసినా ఈ దేహగతమైననేనును నశింపచేయటమే ఆధ్యాత్మికజీవితం యొక్క లక్ష్యం. శాశ్వతమైన ఆనందం, శాంతి మన హృదయంలోనే ఉన్నా అది మనకు అందకుండా దేహగతమైన నేను అడ్డు వస్తోంది. ఈ దేహగతమైన నేనును విచారణ చేస్తే అది నశిస్తుంది. ఈ దేహగతమైననేను ఎప్పుడైతే నశించిందో అప్పుడు మన హృదయంలో ఉన్న ఆనందం మనకు తెలుస్తుంది. మనస్సు ఎప్పుడూ బాహ్యాముఖానికి పోతూ ఉంటుంది. దానికి లోచూపు కలుగజేసేవాడే గురువు.

మనస్సును ఉపసంహరించటం గురించి, మనస్సును నియమించుకోవడం గురించి మన శాస్త్రాలు చెపుతున్నాయి. ఎవడైతే తన మనస్సును జాగ్రత్తగా మేనేజ్ చేసుకొంటున్నాడో వాడు ఆత్మజ్ఞానానికి అర్హుడవుతాడు. మైండ్ మేనేజ్‌మెంటుకు ఆహారం, విహారం విషయంలో జాగ్రత్త అవసరమని పెద్దలు చెపుతారు. మనం తినే ఆహారం యొక్క ప్రభావం మనస్సు మీద చాలా ఉంటుంది. ఆహారం మితంగా ఎంతవరకు అవసరమో అంతవరకు తీసుకోవాలి.

**రమణ భాస్కర**

మూలతలంపే పెద్ద సర్పం లాంటిది. మూలతలంపు ఉండగా మిగతా తలంపులను తీసివేసినా మరల అవి వచ్చేస్తాయి. మీరు చేసే సాధనలు మూలతలంపు మీద గురిపెట్టాలి. పుట్ట మీద కొడితే పాము చావదు, పాము నెత్తి మీద కొడితే అది చస్తుంది. మీ సాధనలు మూలతలంపు మీద గురిపెడితే పాము నెత్తి మీద కొట్టినట్లు, అలాకాకుండా మీ సాధనలు మూలతలంపు మీద గురిపెట్టటం లేదు అనుకోండి మీ దెబ్బలు పాముకు తగలటం లేదు, పుట్టమీద తగులుతున్నాయి అని అర్థం. పుట్టమీద కొడితే పాము చావదు. దీనిని బట్టి సాధన పేరు మీద మీరు పుట్టలో ఉన్న పామును కొడుతున్నారో, పుట్టను కొడుతున్నారోజాగ్రత్తగా చూసుకోండి. మూలతలంపుకు అసలు రూపం లేదు. అది ఎప్పుడూ ఏదో ఒక రూపాన్ని పట్టుకొని ఉంటుంది. మూలతలంపుకు అనుకూలంగా ఉన్నవారు స్నేహితులు, మూలతలంపుకు వ్యతిరేఖంగా ఉన్నవారు విరోధులు. మూలతలంపుకోసమే భార్య భర్తనుప్రేమిస్తుంది. మూలతలంపు కోసమే భర్త భార్యను ప్రేమిస్తాడు. ఇది అంతా సైతాను చేసే గోల, ఇది ఏమీ నిజం కాదు. ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు జ్ఞానం రాదు. మూలతలంపు ఒక పెద్ద పిశాచం. ఇప్పుడు మనం అందరం దేవుని కంట్రోలులో లేము, దెయ్యం కంట్రోలులో ఉన్నాము. దేవుని పాదాలయందు భక్తి లేకుండా గురువు అనుగ్రహం లేకుండా ఈ పిశాచం యొక్క పడికిలిలో నుండి బయటకు రాలేము. సైతాను నిన్ను అన్నా విడిచిపెట్టాలి, నువ్వు సైతానును అన్నా విడిచిపెట్టాలి. ఆ సైతాన్ మనం అనుకొంటున్నాము అందువలన దానిని విడిచి పెట్టటానికి మనకు ఇష్టంలేదు. మనకు నిష్ట కుదరకపోయినా అది మన రూపాన్ని నామాన్ని పట్టుకొని ఉంది దానికి తిష్ట బాగానే కుదిరింది. అందువలన మనలను విడిచిపెట్టటానికి దానికి ఇష్టంలేదు. శరీరం కూడా నీడ ఎలా వెంటాడుతుందో మూలతలంపు ఉన్నంతకాలం నీవు ఏ లోకంలోనికి వెళ్ళినా, ఇంకో జన్మలోనికి వెళ్ళినా దు:ఖం నిన్ను వెంటాడుతుంది. అది నశించే వరకు దు:ఖం నుండి మనం వేరుపడలేము. మూలతలంపును దాని మూలంలోనికి పంపాలి, మూలతలంపు దాని మూలాన్ని చూస్తే గాని అది నశించదు, అది నశించేవరకు దు:ఖం నిన్ను విడిచిపెట్టదు. మంచి మాటలు శ్రవణం చేయటం వలన మనకు ఆనందం వస్తుంది. శ్రవణానందమే అంత గొప్పగా ఉంటే ఇంక ఆత్మానందం ఎంత గొప్పగా ఉంటుందో? అట్టి ఆత్మానందంలో ఉన్న జ్ఞానులతో మనం మాట్లాడనక్కరలేదు, వారితో తర్కం అక్కరలేదు, వారి దర్శనమే మనకు సరిపోతుంది, మనం బాగుపడతాము.





చూపించాలని అనుకొని రమణభగవాన్‌కు జ్ఞానం ఇచ్చి ఆ దేహం ద్వారా ఆత్మజ్ఞానవైభవం మనకుచూపించాడు. మన హృదయంలో ఉన్న ఆనందం మనకు అనుభవంలోనికి వస్తూ ఉంటే దేవుడు వచ్చి ఎదురుగా ఉన్నా మనకు చూడాలనిపించదు, అట్టిది ఆ ఆనందం. ఆ ఆనందంలో ఊగిసలాడుతున్నప్పుడు దేవుడు ఉన్నాడా, లేడా దేహం ఉందా లేదా అనే గొడవ ఏమీ ఉండదు. మహాసముద్రంలో నీటిబుడగను చూస్తూ ఉంటే ఎలాగ ఉంటుందో అలాగ ఈ విశాలమైన సృష్టి అంతా కూడా ఆత్మజ్ఞానం ముందు ఒకనీటిబుడగలాగ ఉంటుంది. అది జ్ఞానం యొక్క వైభవం.

ఈశ్వరుని పాదాలయందు మనకు భక్తి కలగటం లేదు. ఈశ్వరుని పాదాలయందు భక్తికల్గితే మన పని పూర్తి అయినట్లే. మనకు జ్ఞానం రాకపోవటానికి మన స్వార్థమే కారణం. మనకు ఎంత స్వార్థం ఉందంటే ఎవరితోనైనా స్నేహం చేస్తే స్వార్థం కోసం చేస్తాము, విరోధాలు కూడా స్వార్థం కోసమే పెట్టుకొంటాము, ఎవరితోనైనా మాట్లాడితే స్వార్థం, ఇంక మనకు జ్ఞానం ఏమిటి, ఒక భక్తుడు భగవాన్‌తో మీరు వ్రాసిన ఉపదేశసారం చదివాను, చాలా మంది మహాత్ములను దర్శించాను. ప్రారబ్దకర్మ నశించకపోతే అహంకారం నశించదని కొంతమంది చెప్పారు. నీకు కొన్ని ఋణాలు ఉన్నాయి, అవి తీరిస్తే కాని నీకు జ్ఞానం కలుగదు అని ఒకరు చెప్పారు. ఇప్పడు నా బాధ్యతలు అన్నీ అయిపోయాయి కాని నాకు శాంతి కుదరటం లేదు అని అడుగుతున్నాడు. ఉపదేశసారం ఏ భాషలో చదివారు అని భగవాన్ అడిగారు. సంస్కృతభాషలో చదివాను అని చెప్పాడు.శాంతి ఎలా కలుగుతుందో అందులో ఉందే అన్నారు భగవాన్. శాంతి హృదయస్థలంలో ఉంది. పరమాత్మ మన హృదయంలో అంతర్యామిగా ఉన్నాడు. మనం హృదయంలో ఉన్న దేవుడిని వదిలేసి రాళ్ళచుట్టూ తిరుగుతున్నాము. చేతిలో ఉన్న బంగారాన్ని విసిరేసి, గాజుముక్కల కోసం రోడ్డు మీద తిరగటం ఎటువంటిదో, హృదయంలో ఉన్న అంతర్యామిని వదిలేసి అక్కడ దేవుడు ఉన్నాడు, ఇక్కడ దేవుడు ఉన్నాడు అని వెతుక్కోవటం కూడా అటువంటిదే. మనం భక్తియోగం, ధ్యానయోగం, కర్మయోగం ఏ యోగంలో ప్రయాణంచేసినా హృదయంలోనికి రావలసిందే. ఆధ్యాత్మికహృదయంలో నీ మనస్సును నిలబెట్టు అదే భక్తి. అదే కర్మ. అదే జ్ఞానం. నీ హృదయంలో చావులేని వస్తువు ఒకటి ఉంది. అది పూర్ణసత్యం. అది అనుభవంలోనికి వచ్చేవరకు నీవు స్వతంత్రుడవు అవ్వలేవు, నీకు శాంతి లేదు. దేహము ఎంత నిజమో నీవు నేర్చుకొనే విద్యలు కూడా అంతే నిజం. నీవు నేర్చుకొన్నటువంటి విద్యలు అన్నీ దేహము, మనస్సు, బుద్ధి ఈ మూడింటి చుట్టూ తిరుగుతాయి. వాటిని ఓవర్‌కమ్ చేసి నీవు లోపలకు వెడితే గాని సత్యపదార్థము నీకు తెలియదు. హృదయంలోనికి తీసుకొని

వెళ్ళటమే వేదముల యొక్క, ఉపనిషత్‌ల యొక్క ప్రయోజనం. అధికారం అక్కరలేదు అని చెప్పేవాడు ఉన్నాడు కాని నాకు ఆనందం,శాంతి అక్కరలేదు అని చెప్పేవాడు ఎవడూ లేడు ఎందుచేతనంటే వాడి స్వరూపమే ఆనందం, వాడి స్వరూపమే శాంతి. ఎవరికీ మరణం అంటే ఇష్టం లేదు ఎందుచేతనంటే ఏ వస్తువుకయితే మరణం లేదో అది వాడు అయి ఉన్నాడు కాబట్టి మరణం అంటే ఇష్టపడడు.

మనం హృదయంలోనికి వెళ్ళటానికి ప్రయత్నం చేస్తాము కాని జన్మాంతరం నుండి వచ్చే సంస్కారములు, వాసనలు మనలను అక్కడ ఉండనివ్వవు. మన వాసనలను మరిపింపచేసి మన తెలివితేటలు ఉపయోగించి హృదయంలోనికి వెళ్ళినా వాసన అక్కడ ఉండనివ్వదు. వాసనలుపూర్తిగా నశించకుండా మీరు హృదయంలోనికి వెళ్ళినా మీరు అక్కడ ఉండలేరు, వెనక్కి వచ్చేస్తారు. మీరు ఎంత సాదన చేసినా భగవదనుగ్రహంలేకపోతే ఒక చిన్న వాసన నుండి కూడా బయటకు రాలేరు. కటికచీకటిలో చిన్నదీపం వెలిగిస్తే కొద్దిగా వెలుతురు కనిపిస్తుంది, అప్పుడు అమ్మయ్య దారి కనిపిస్తుంది అనుకొంటాము. అలాగే గురువు చెప్పిన మాట, భగవంతుడు చెప్పినమాట, ఉపనిషత్తులు చెప్పినమాట అజ్ఞానమనే చీకటిలో ఉన్న మనకు దీపంలాగా ఉపయోగపడి మనకు అజ్ఞానంలోనుండి బయటకు రావటానికి దారి చూపిస్తాయి. అజ్ఞానంలోనుండి విడుదల చేసేవాడు గురువు మాత్రమే.

మాకు చిన్న చిన్న సుఖాలు ఉన్నాయి, కాని ఆ సుఖాలను నా మనస్సు ఒప్పుకోవటంలేదు, అక్కడ నా మనస్సు నిలబడటంలేదు అని అడుగుతున్నారు. మనం కోటి జన్మలు ఎత్తినా హృదయంలో ఉన్న నిజం దగ్గరకు వెళ్ళేవరకు మనస్సు యొక్క చాపల్యం ఆగదు. ఇప్పుడు నీవు అనుభవించే సుఖాలు అన్నీ సుఖాలులాగ కనబడే దు:ఖాలు అవి పరిణామంలో దు:ఖాన్ని తీసుకొని వస్తాయి. నీ హృదయంలో ఉన్న శాంతిని, ఆనందాన్ని తప్పించి బయట ఉన్న ఏ విషయాన్ని నీవు ఎంజాయ్ చేసినా పరిణామంలో దానికి రెట్టింపు వడ్డీతో సహా దు:ఖాన్ని నీవు అనుభవించవలసిందే. జ్ఞానం వచ్చేసింది అనుకోండి వాడికి ఏది విన్నా, ఏది చూసినా ఆత్మలాగే ఉంటుంది, ద్వితీయం ఉండదు. వాడు చూసింది ఆత్మ, విన్నది ఆత్మ, వాడు ఆత్మ, ఇంక వాడికి దు:ఖం ఏమిటి? అది జ్ఞానం యొక్క వైభవం. దు:ఖం తలంపు రూపంలో ఉంటుంది.తలంపు లేకుండా ఎవరికీ దు:ఖం ఉండదు. తలంపు లేకుండా ఎవరికీ సంతోషం ఉండదు. దేహము నేను అనేది తలంపే. ఇది మొదటి తలంపు, మూల తలంపు. నీ లోపల ఉన్న శాంతి నీకు అందకుండా చేసేది ఈ మూలతలంపే. మిగతా తలంపులు అన్నీ ఈ మూలతలంపుకే వస్తున్నాయి. ఈ మూలతలంపు ఎవరు అని దానిని ప్రశ్నించండి అప్పుడు అది ఉపసంహరింపబడుతుంది. మూలతలంపును దాని మూలంలోనికి వెళ్ళే వరకు ఉపసంహరించండి. మూలతలంపు దాని మూలాన్ని చూస్తే అది నశిస్తుంది. అప్పుడు ఆత్మే నీకు నేనుగా వ్యక్తమవుతుంది. దానికి హద్దులు లేవు. పరిమితులు లేవు.

మీరు ఏ మార్గంలో ప్రయాణం చేసినా మనస్సు అణుగుతుంది కాని మీ మనస్సు నశించదు. మనస్సు అణగటం వేరు, నశించటం వేరు. అణిగినమనస్సు మరల విజృంభించే అవకాశం ఉంది. ఏది నిజవిచారణ అంటే మనస్సు, ఎక్కడైతే ఉదయించి వస్తోందో ఆ మనోమూలాన్ని అన్వేషించటమే, మనోమూలాన్ని వెతికి మనస్సును దాని మూలంలో లయం చేయటమే నిజమైనవిచారణ అంటే మిగతావి అన్నీ నిజం కాదని చెప్పకుండా చెప్పటం. మీకు చదవటానికి పుస్తకాలు లేకపోతే, చేయటానికి స్నేహాలు లేకపోతే, మీకు బంధుబలగం లేకపోతే ఈ గొడవలు అన్నీ వదిలెయ్యండి. మూలతలంపు మూలం పుస్తకాలలో లేదు, బంధువులలో లేదు, స్నేహితులలో లేదు, బజారులో లేదు. మూలతలంపు మూలం నీలోపలే ఉంది. ఎవరు లేకపోయినా నీవు ఉన్నావు కదా, మూలతలంపు ఉందికదా దానిని ఉపసంహరించు దాని మూలంలోనికి వెళ్ళేవరకు దానిని ఉపసంహరించు. ఇది ఒక్కటేనిజవిచారణ. అది చేయలేకపోతే మిగతామార్గాలు ఆలోచించు. ఇప్పుడు మనం అహంవృత్తిలో ఉన్నాము. దేహము నేను అనేతలంపు నశించిన తరువాత అహంస్ఫురణ కలుగుతుంది. అహంవృత్తి నశిస్తే అహంస్ఫురణ కలుగుతుంది. నేను బాగున్నాను, నేను బాగాలేదు అనుకొనేదిఅహంవృత్తి, చైతన్యం ఏమీ అనుకోదు. అహంవృత్తి వేరు, అహంస్ఫురణ వేరు. మీకు ఎప్పుడైతే అహంస్ఫురణ కలిగిందో అప్పుడు మీ దేహాన్ని ఈశ్వరుడు స్వాధీనం చేసుకొంటాడు. అప్పుడు మీ నోటి ద్వారా వచ్చేమాట మీది కాదు, ఈశ్వరవాణి.

నేను అనే తలంపు నాకు తెలుస్తోంది గాని అది ఎక్కడ నుండి ఉదయిస్తోందో నాకు తెలియటం లేదు. లోపల ఉన్నఆత్మ నాకు తెలియటం లేదు అంటున్నారు. ఇవన్నీ మీ మనస్సు యొక్క భావనలు. మీకు తెలిసినా, తెలియకపోయినా మీరు ఆత్మే. నాకు తెలుసును, నాకు తెలియదు అనుకొనేవి అన్నీ మనస్సుకు సంబంధించిన వికారాలు. ఇప్పుడు మీకు ఏదైతే నేనుగా వ్యక్తమవుతోందో అదే మీరు అనుకోవటం వలన మీకు ఆత్మ తెలియటం లేదు. మీరుకాని దానిని మీరు అనుకొన్నంత కాలం మీరు ఏదైతే అవునో అది మీకు తెలియదు. మీరు కాని దానిలో నుండి విడుదలపొందితే మీరు ఏదిగా ఉన్నారో అది మీకు ఎఱుక పడుతుంది. దేహమునేను అనే తలంపును విడిచిపెట్టి ఎన్ని సాధనలు చేసినా ప్రయోజనం సున్న. మీ సాధన అంతా దేహము నేనుఅనే తలంపు మీద గురిపెట్టాలి. ఈ

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు


| | | |
|---|---|---|
| 11-10-2002 | శుక్రవారం | శృంగవృక్షం, దుర్గాదేవి ఆలయం |
| 15-10-2002 | మంగళ | జిన్నూరు, శ్రీరమణక్షేత్రం-విజయదశమి సందర్భంగా |
| 20-10-2002 | ఆదివారం | అంకంపాలెం హైస్కూలులో, వయా ర్యాలి, |
| 25-10-2002 | శుక్రవారం | భీమవారం, త్యాగరాజభవనం |
| 27-10-2002 | ఆదివారం | ఐ.భీమవరం |
| 28-10-2002 | సోమవారం | కైకలూరు |



ది. 28-9-02 శనివారం సాయంత్రం గం॥ 7-00 లకు పాలకొల్లు
శ్రీ క్షీరారామలింగేశ్వర దేవస్థానంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి వారు కేంద్రం
ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ ప్రభ సంపాదకులు
శ్రీ సుకృతానంద మహరాజ్‌గారు, సద్గురు శ్రీనాన్నగారు,
పాలకొల్లు వైద్య ప్రముఖులు డా॥ శ్రీ సి.హెచ్. సత్యనారాయణ మూర్తిగారు
ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రముఖ హోమియో వైద్యులు
కోసూరి సుందరరామరాజుగారు పాల్గొని రామకృష్ణ, వివేకానంద
సాహిత్యమును గూర్చి ప్రసంగించినారు.
రామకృష్ణ భక్తులు రామారావుగారు వందన సమర్పణ చేసినారు.



## జిన్నూరులో సద్గురు శ్రీ నాన్నగారి పుట్టినరోజు వేడుకలు





తల్లిగారితో శ్రీ నాన్నగారు





పూర్ణకుంభంతో కమిటివారు శ్రీ నాన్నగారిని ఆశ్రమానికి ఆహ్వానిస్తూ...

## హైదరాబాద్ శ్రీనగర్‌కాలనీలో సద్గురు శ్రీ నాన్నగారి పుట్టినరోజు వేడుకలు





రమణ భాస్కర

కేక్ కట్‌చేస్తున్న పింగళి సూర్యసుందరంగారు